## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 22 ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 79 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చామని, సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇల్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఐఎన్టీయుసి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, అవేజ్, సంజీవ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, అబ్దుల్ హక్, దేవేందర్ నాయక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు హన్మంతు, చిన్న, ప్రశాంత్, తిరుమల వెంకటేష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## తాలు పేరుతో
# రైతుల నోటిలో మట్టి

### అదనపు కలెక్టర్‌తో మొరపెట్టుకున్న రైతులు



రైతుతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**వీపనగండ్ల,మే 22 ప్రభాతవార్త :** తాలు పేరుతో తరుగు తీస్తూ రైతుల నోటిలో మట్టి కొడుతున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని వీపనగండ్ల రైతులు రవీందర్ రెడ్డి తీగ చిన్న ఉష అన్న సత్యం యాదవ్ వనపర్తి అదనపు రెవెన్యూ కలెక్టర్ జి వెంకటేశ్వర్లు తో మొరపెట్టుకున్నారు గురువారం నాడు వివిధ కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శిస్తూ వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీపనగండ్ల వెలగొండ కల్వరళ్ళ తూముకుంట గ్రామాలలో ఉన్న కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న మార్కెట్ గోదాం లో నిలువ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అయితే అక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా ఆయన పరిశీలించారు అయితే ఈ సందర్భంగా మిల్లర్లు ఇబ్బంది పెడుతున్నాడంవల్ల ధాన్యం సరిగ్గా వెళ్లడం లేదని లారీలు కూడా రావడం లేదని ఆయనతో రైతులు వాపోయారు అంతేకాక తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని వారు తీసుకుపోయినటువంటి ధాన్యాన్ని పరుగు తీస్తున్నారని ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన మాట్లాడుతూ రైతులు తాలు లేకుండా కల్లాలకు తీసుకురావాలని రైతులకు తెలియడం చెప్పడంతో ఎక్కడో కొంత తాలు శాతం ఉంటుందని అయితే ప్రభుత్వం కూడా రైతులకు విత్తనాలు సరఫరా చేస్తుంది అని వాటిలో తాలు లేకుండా సప్లై చేస్తుందా అని వారు ప్రశ్నించారు అలాంటప్పుడు ఏదో ఒక దగ్గర కొంత ఉంటదని పూర్తిస్థాయి తలు శాతం లేకుండా ఉండదని ఆయనకు తెలియజేశారు వరి కొనుగోలు త్వరితగతి నా పూజ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయనతోపాట రైతులతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, మాజీ రైతుబంధు వీపనగండ్ల మండలం అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, సర్వారెడ్డి, శేఖర్ యాదవ్, నాలుగు నెంబర్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## వర్షాకాలం నష్టం వాటిల్లకుండా
# జాగ్రత్తగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట మే 22 ప్రభాతవార్త :** గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ కలిసి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లు, కల్వర్టులు వాటి పటిష్టతపై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఎలాంటి నష్టం రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి విద్యుత్ స్తంభాలు వైర్లు తదితర వాటిపై సమీక్షించుకోవాలన్నారు. డిపిఒ గ్రామపంచాయతీ పరిధిలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పాత ఇళ్ళను గుర్తించి ప్రత్యామ్నాయం చూపాలన్నారు. వ్యవసాయ శాఖ సంబంధిత పంటలపై నివేదికలు తయారు చేయాలన్నారు. ఎరువులు యూరియా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సిపిఓ ఇరిగేషన్ వారు రిపోర్ట్ పంపాలన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ గత సంవత్సరం మద్దూరు మరికల్‌లో వర్షాలు అధికంగా నమోదు కావడం వల్ల వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అందరూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందరు అధికారులు అలెర్ట్‌గా ఉండాలి, అందరు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు జడ్పి సిఈఓ సిపిఓ ఇరిగేషన్ అధికారులు, పిఆర్, ఆర్అండ్‌బి అధికారులు, డిఎంహెచ్ఓ, డిపిఓ, విద్యుత్ శాఖ, డిఏ మున్సిపల్ కమిషనర్, ఎఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలి



అధికారలతో సమీక్ష చేస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవినాయక్, నాగర్‌కర్నూల్, గద్వాల కలెక్టర్‌లు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 22 ప్రభాతవార్త:** పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి.రవినాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లు ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా సాగు నీటి పారుదల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దార్, సర్వేల్యాండ్ అధికారులతో జి. రవినాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవినాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులు పూర్తి చేయాలన్న కృత నిశ్చయంతో ఉందని, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పూర్తి స్థాయిలో పనులను చేపట్టాలని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, సర్వే అధికారులు పూర్తి సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ ప్యాకేజీలలో చేపడుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణలో సమస్యలు ఉన్న ప్రాంతాల్లో రెవెన్యూ, నీటి పారుదల అధికారులు సందర్శించి ప్రజలకు గల సందేహాలను నివృత్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో చేపట్టిన మహాత్మా గాంధీ, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మార్కండేయ, అచ్చంపేట, కర్నె తండా, డిండి ప్రాజెక్టుల కోసం అవసరమైన భూ సేకరణను జిల్లాలో ఆయా సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చివరి దశకు అవసరమైన భూ సేకరణను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియను తక్షణమే వేగవంతం చేసి, ప్రతి ప్రాజెక్టు పురోగతికి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. భూసేకరణలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే ఉన్నతాధికారులకు నివేదించాలని, అన్ని శాఖలు పరస్పరం కలసి పనిచేసి భూసేకరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నీటి పారుదల అధికారులు సిఈ. విజయ్ భాస్కర్, ఎస్ ఎన్ రెడ్డి, ఈఈలు శ్రీకాంత్, మురళి, ఆర్డీఓలు మాధవి, బన్సీలాల్, సురేష్, శ్రీనివాసులు, సర్వే అధికారి సరిత, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల,మే 22,ప్రభాతవార్త:** జిల్లాలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చేసరికి రైతులు పంటలు వేసుకుంటారని,అప్పుడు సర్వే చేయడం కష్టమవుతుందన్నారు. అందుచేత మిగిలిన భూసేకరణ సర్వేను పదిహేను రోజుల్లోపు పూర్తిచేయాలని సూచించారు. ప్రధానంగా 99,100 ప్యాకేజీలలో జరిగే భూసేకరణపై దృష్టి సారించాలనీ సూచించారు. ముఖ్యంగా చింతరేవుల,శెట్టి అత్మకూరు,మెల్లచెరువు గ్రామాల్లో భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ప్రతి దశలో పురోగతిపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలని అన్నారు. రైతులను ఒప్పించి భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.15 రోజుల్లో సర్వే చేయించి అవార్డు స్టేజి కి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,నీటి పారుదల శాఖ ఎస్ఈ రహీముద్దీన్,ఆర్డీవో శ్రీనివాసరావు,గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసైన్డ్ , భూదాన్ భూములు అన్యాక్రాంతం..!

### దర్జాగా కబ్జా చేసుకుంటున్న భూ అక్రమార్కులు
### అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
### అధికారుల తీరు వెనుక ఆంతర్యం ఏమిటి?



అలంపూర్ చౌరస్తాలో అసైన్డ్ భూములు

**మానవపాడు, మే 22 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూరు గ్రామపంచాయతీ శివారులోని అలంపూర్ చౌరస్తా ఇప్పుడు ఈ ప్రాంతం అతిపెద్ద వ్యాపార సముదానికి కేంద్ర బిందువుగా మారింది. దీంతో కొంతమంది భూ అక్రమార్కులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ అసైన్డ్ భూదాన్ భూముల మీద పడింది. భూ అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా అర్థమవుతుందని దళిత సామాజిక ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది అక్రమార్కులు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించుకుని ప్రభుత్వ అసైన్డ్ భూదాన్ భూములు కబ్జా చేసుకుంటున్నట్లు ఈ విషయంపై గతంలో స్థానిక తహసిల్దార్ , జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని దళిత ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని ఎవరి ఆధీనంలో అయితే అసైన్డ్ భూములు ఉన్నాయో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పుల్లూరు గ్రామ శివారులోని అల్లంపూర్ చౌరస్తాలో 256 ,257,273 ,451/ సి, 451/డి వంటి పలు సర్వే నంబర్లలో ప్రభుత్వ అసైన్డ్ భూములు భూదాన్ భూములు కొంమంది భూ అక్రమార్కులు కబ్జా చేసుకున్నట్లు ఇటీవలే స్థానిక తహసిల్దార్ ప్రభాకర్‌కు దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. మరి రెవెన్యూ అధికారులు అక్రమంగా అసైన్డ్ భూములను కబ్జా చేసుకున్న వారిపైన శాఖ పరమైన ఎలాంటి చర్యలు తీసుకుంటారనే చర్చ ప్రజల్లో మెదులుతుంది.

**ఆ భూములకు ఎందుకంత డిమాండ్...**

అలంపూర్ చౌరస్తాలో ఉన్న అసైన్, భూదాన్ భూములకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉండడంతో ఇక్కడి - మిగతా4లో..

# కొనుగోలు చేసిన వరి ధాన్యం మిల్లులకు తరలించాలి



వరి కొనుగోలు సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్, డిఎం విమల

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** వరిధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, వర్షాల నుంచి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల్ మండలంలోని చెనుగొనిపల్లి, గుంటిపల్లి గ్రామంలోని ఐ.కే.పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి,తేమ శాతం,లారీ లోడింగ్, ఓపియంఎస్‌లో డేటా ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున,ధాన్యం తడిపోయే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ధాన్యంలో తేమ శాతం17కు చేరగానే వెంటనే సంచుల్లో నింపి, లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని, వర్షాలు వచ్చినపుడు వాహనాలు వచ్చే వరకు సంచులను టార్పాలిన్లతో కప్పి సురక్షితంగా ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అన్ని వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, డేటా పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి అవసరమైన గన్ని సంచులు, లారీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.ధాన్యం రవాణా పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ఓపియంఎస్ లో డేటా ఎంట్రీ చేసి రైతులకు వెంటనే నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సజావుగా జరగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, కేంద్రంలో అందుతున్న సౌకర్యాలు,వసతుల గురించి తెలుసుకున్నారు,రైతులు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,అడిషనల్ డి.ఆర్.డి.ఓ నర్సింహులు, మండల వ్యవసాయాధికారులు, ఏపియంలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణే
# కాంగ్రెస్ ధ్యేయం

### జై భాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో మంత్రి జూపల్లి



సమీరా పాదయాత్రలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**చిన్నంబావి, మే 22 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షణ కోసం ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున ఖర్గే కలిసి తలపెట్టిన జై భాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర లో భాగంగా మండల పరిధిలోని వెల్టూరు గ్రామం నుండి చిన్నమార్ వరకు సంవిధాన్ పాదయాత్రలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పాల్గొని పాదయాత్రను ప్రారంభించారు.మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉంది అని దేశ స్వాతంత్ర పోరాటంలో గాంధీ చూపిన శాంతి అహింసా మార్గం అందరూ ఆచరించాలన్నారు. గాంధీ ఆలోచనలను కొనసాగిస్తే సమాజంలో గొడవలు నేరాలు ఘోరాలు ఉండవని అలాగే డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాటి సమాజంలో ఎన్నో ఆటంకాలు ఎదురైన అణగారిన వర్గాల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొని పెద్దపెద్ద చదువులు చదివి దేశం కోసం రాజ్యంగాన్ని రాయడానికి పడిన కష్టం –మిగతా4లో..

## 527సర్వే నెంబరు భూములను
# కాపాడాలని బీజేపీ ధర్నా

- సిద్దయ్యపల్లి నుంచి భూత్పూర్ తహసీల్దాల్ కార్యాలయం వరకు పాదయాత్ర
- 38ఎకరాల భూమిని మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే అన్యులకు ధారాదత్తం చేశారని కొండా ఆరోపణ
- ఎమ్మార్వో జయలక్ష్మికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నేతలు



ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు,కార్యకర్తలు

**భూత్పూర్,మే 22,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు సిద్దయ్యపల్లి శివారులో నల్లగుట్టతండాకు ఆనుకుని ఉన్న సర్వే నెంబరు 527లోని 86ఎకరాలలో దాదాపుగా 48ఎకరాలు గత పాలకులు మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే అన్యులకు కట్టబెట్టారని,మిగిలిన 38ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని,పేదలకు చెందాల్సిన భూమిని ధనవంతులకు కట్టబెట్టకుండా నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ –మిగతా4లో..

# జిల్లాలో భారీ వర్షాలు.. అప్రమత్తంగా ఉండాలి..



టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మే 22 ప్రభాతవార్త :** రానున్న మూడు నాలుగు రోజులు జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విపత్తు నిర్వహణ ప్రత్యేక అరవింద్ కుమార్, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ రానున్న మూడు నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు పండించిన ధాన్యం తడిచిపోకుండా కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు వర్షం పడితే తడిచిపోకుండా టార్ఫాలిన్‌లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2.90 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించడం జరిగిందని తెలిపారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ధాన్యం తడిచిపోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాతావరణ రిపోర్టు ముందుగా తెలుసుకోడానికి దామిని యాప్ వర్షాభావ వాతావరణం పరిస్థితులు ముందుగా తెలుసుకోడానికి ప్రజలు డామిని యాప్‌ను మొబైల్ ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రైతులు ఈ యాప్ వల్ల ముందస్తుగా వాతావరణ వివరాలు తెలుసుకొని పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, కో ఆపరేటివ్ అధికారి బి.రాణి, డియం సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## సంగాలలో ఘనంగా హనుమాన్ జయంతి


హనుమాన్ జయంతి సందర్భంగా హోమంలో పాల్గొన్న భక్తులు

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** గద్వాల మండల పరిధిలోనిసంగాల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, సామాజికసేవ నాయకులు అయ్యప్ప రెడ్డితో పాటు గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం ఆలయంలో ఉదయం గోపూజ, నిర్మల విసర్జన, పంచామృతాభిషేకం, పవమాన హోమం, పూర్ణాహుతి, లక్ష పుష్పార్చన, తీర్థప్రసాదం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. గద్వాల మండలం, పట్టణంతో పాటు చుట్టు, ముట్టు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ వేడుకలలో బీజేపీ మైనారిటీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా, బీఎస్ ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, మహేష్, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి లు హాజరయ్యారు. సంఘాల గ్రామం లో జరిగిన హనుమాన్ జయంతి వే డుకలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు, ప్రజలకు బీజేపీ రాష్ట్ర నాయకులు అయ్యప్ప రెడ్డి అభినందనలు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత

**ఖిల్లా ఘణపురం మే 22. ప్రభాతవార్త :** మండలానికి చెందిన పలువురు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడంతో పోలీ స్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఈఐ ఆర్ యాప్ ద్వారా గుర్తించి ఎనిమిది మందికి తిరిగి మొబైల్ ఫోన్లను గురు వారం అందజేసినట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు. హే మధు, వినీత్ కుమార్, నరసింహులు, కాగితాల వెంకటేష్, శివకుమార్, కావలి నరసిం హ, మండల మోహన్ కుమార్, శ్రీని వాసులు తదితరులు తమ మొబైల్ ఫోన్లు పోయినాయి అని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వెతికి తిరిగి అందజేసినట్లు ఆయన చెప్పారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. క్రైమ్ కానిస్టేబుల్ పి లింగం ను ఎస్సై అభినందించారు.



మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అందజేస్తున్న దృశ్యం

## ఈనెల 24న జిల్లా కలెక్టరేట్‌లో జాబ్ మేళా

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** జోగు లాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్న ట్లు ఉపాధి కల్పన అధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబా ద్, కర్నూల్, గద్వాల, ఐజలోని వివిధ కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుట కు, జిల్లా ఉపాధికల్పనా శాఖ ఆధ్వర్య ములో ఈనెల 24వ తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఐ.డి.ఓసి. నీ 30/1,కలెక్టరేట్, గద్వాల నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఇట్టి జాబ్ మేళా లో పాల్గొను నిరుద్యోగులు 18 నుండి 35 సం॥ రాల వయస్సు కలిగి ఉండవలెను. విద్యార్హత ఎస్ ఎస్ సి/ఇంటర్/ఏదైనా డిగ్రీ కలిగి ఉండవలెను. జాబ్ మేలాలో ఎంపిక అయిన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం హైదరాబాద్, కర్నూల్ , గద్వాల్, ఐజ ల నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడును. కావున ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధికారి డా॥ యం. ప్రియాంక తెలిపారు. పుష్కల్ ఆగ్రోటెక్, లిమిటెడ్, ఎస్ బీ ఐ,పీఎంకేకే కంపెనీలు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాషాలు కల్పిస్తున్నట్లు అయన తెలిపారు.

## బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి**

**ఉట్కూరు, మే 22 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల పరిధిలోని అమీ న్పూర్ గ్రామ ఉపాధి కూలీలతో మా ట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేం ద్రంలో ఉపాధి కూలీలకు బకాయి వేత నాలు చెల్లించాలని, ఉపాధి పనులను 200 రోజులు అమలు చేయాలని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస వసతులు టెంట్, తాగునీటి సదుపాయం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలియజేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే పద్ధతులను అనుసరిస్తుందని కేటాయించిన బడ్జెట్లో 40 శాతం మెటీరియల్ కొరకు ఖర్చు చేయడం, తెలంగాణకు కోటి 50 లక్షల పని దినాలను కోత విధించడం లాంటి ఉపాధి వ్యతిరేక చర్యలకు పూనుకుందని విమర్శించారు. గ్రామీణ కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఈ నెల 26న నారాయణపేట కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కూలీలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శంకర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి

## మక్తల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష

**మక్తల్ టౌన్, మే 22 ప్రభాతవార్త:** మక్తల్ మండల ముఖ్యనాయకుల సమీక్ష సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే విధంగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలని దానికి అందరూ సహకారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి కార్యక్రమ ఇంచార్జిలు సంధ్యరెడ్డి, వేణుగౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మండల కమిటీలు గ్రామ కమిటీలు ఏర్పాటు దరఖాస్తులను స్వీకరించి, అర్హులైన వారిని నూతన అధ్యక్షులుగా నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్, మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్ కుమార్ పట్టణ అధ్యక్షులు ఎ.రవికుమార్ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**వీపనగండ్ల,మే 22 ప్రభాతవార్త;** తడిసి న వరి ధాన్యాన్ని వెంటనే కొను గోలు చేయాలని కల్వరాళ్ల గ్రామంలో గురువా రం నాడు రైతులు ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెల రోజులు అవుతున్న వరి ధాన్యం ఐకెపి సంఘాల వాళ్ళు నిర్లక్ష్యంగా కొ నుగోలు చేస్తున్నారని వారు ఆరోపించా రు అంతేకాక తాలు పేరుతో రైస్ మిల్ల ర్లు తరుగుతీస్తూ రైతుల నోటిలో మట్టి కొడుతున్నారని వారు ఆరోపించారు బుధవారం నాడు కుషన్ నటువంటి భారీ వర్షానికి కళ్ళలలో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్ద అవు తుందని వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సంద ర్భంగా వనపర్తి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జి వెంకటేశ్వర్లు ఫోన్లో మాట్లాడుతూ ప్రస్తుతం 3000 గన్ని బ్యాగులు మార్కెట్లో ఉన్నాయని అవి పూర్తి అయ్యేవరకు మిగతా బ్యాగులు కూడా వస్తాయని రైతులు ఆందోళన చందవద్దని ఆయన కోరారు తడిసిన ధాన్యంతో పాటు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన రైతులకు సూచించడంతో రైతులు ఆందోళన విరమించారు అంతే కాక ఆ గ్రామానికి మధ్యాహ్నం సందర్శించి కొనుగోలు దార్లతో మాట్లాడి విషయాన్ని తెలుసు కున్నారు. ఈ రాస్తారోకాలో ఆ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వరి ధాన్యాన్ని చూపుతూ ధర్నా చేస్తున్న రైతులు

# భాగ్యరెడ్డి వర్మ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




భాగ్యరెడ్డి వర్మకు నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్‌లు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు

**గద్వాల,మే 22,ప్రభాతవార్త:** భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణంలో భాగ్యరెడ్డివర్మ జయం తిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చ దువుతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి సమాజంలో అసమానతల ను తొలగించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. ఆయ న దళితుల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి, వారిలో ఆత్మవి శ్వాసం పెరగాలనే లక్ష్యంతో పనిచేశారని అన్నారు. దళిత బాలికల కో సం పాఠశాలలు స్థాపించి వారికి మంచి భవిష్యత్ మార్గం చూపారని తెలిపారు. అస్పృశ్యత, దేవదాసి వంటి అన్యాయాలను ఎదురించి, సమాజంలో మంచి మార్పు తేవాలని ఎంతగానో కృషి చేశారని చె ప్పారు. ఈ తరం యువత భాగ్యరెడ్డి వర్మ చూపిన మార్గాన్ని అను సరించి, సమాజ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చా రు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థంగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాస రావు, ఎ.ఓ నరేందర్, బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**భాగ్య రెడ్డి వర్మకు నివాళులు అర్పించిన పోలీస్ అధికారులు**

దళిత వైతాళికులు, సామాజిక సంస్కర్త, భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్యాలయ అధికారులు, సిబ్బంది భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక సంస్కర్త భాగ్య రెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి కార్యాలయ అధికారులు, సిబ్బంది పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీసీ అర్బి ఎస్సై శేఖర్ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్త, అంటరానితనానికి వ్యతిరేకంగా, జోగిని, దేవదాసి వ్యవస్థల నిర్మూలనకు కృషి చేశారని, అణగారిన వర్గాల ఉన్నతికి పాటు పడ్డారని కొనియాడారు. స్వాతంత్రంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని అన్నారు. స్వాతంత్రం రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు, అసమానతలు, మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఎస్సై షకూర్, సూపరింటెండెంట్ నాగమణి, డీసీ అర్బి, ఐటీ, ఎస్బి , అడ్మినిస్ట్రేటివ్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .

## కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి

**టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి హనుమంతు**



మాట్లాడుతున్న టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి హనుమంతు

**ఆత్మకూరు, మే 22, ప్రభాతవార్త :** దేశవ్యాపితంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలను కార్మిక వర్గం కొత్త కంఠంతో వ్యతిరేకించాలని టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు విజ్ఞప్తి చేశారు. గురువారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన టియుసిఐ ఆత్మకూరుమండలం మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని అణచివేసే కుట్ర లో భాగంగా నాలుగు లేబర్ కోర్లను తీసుకొచ్చిందని ప్రభుత్వం తీసు కొచ్చిన లేబర్ కోర్ల మూలంగా కార్మికుల హక్కులు కాల రాయడం జరుగుతుందని కార్మికులకు కనీసం ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోతుందని అంతేకాకుండా కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చేస్తూ కార్మికులను అధోగతి పాలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తక్షణమే విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ రంగాలకు పెద్ద ఎత్తున రుణాలు మాఫీ చేస్తూ పేదలకు మాత్రం అధిక పన్నులు అధిక భారాలు వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టియుసిఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి రాజు కార్మిక సంఘం నాయకులు కొండన్న వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం ఏర్పాటు చేయాలి


కూలీలను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ప్రసాద్

**ఆత్మకూర్,మే 22, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం రోజు ఆత్మ కూరు మండలంలోని మోట్లంపల్లి మేడేపల్లి తదితర గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆయన వ్యవసాయ కూలీలను దూషించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కానికి సంబంధించి ప్రతిరోజు కనీసం 600 రూపాయలు వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణమే అధికారులు ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చెల్లిస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మూడు ఎకరాల భూమి ఉన్న ప్రతి వ్యవసాయ కూలీకి 12,000 చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రస్తుతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ను కేవలం ప్రతిసంవత్సరం 100రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని అలాకాకుండా 200రోజుల పనిదినాలను పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం నాయకులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలి

**కమిషనర్ కు వినతిపత్రం ఎమ్ ఆర్ పి ఎస్. టీ ఎస్ అధ్యక్షులు మల్లెపోగు లక్ష్మణ్**


కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్ ఆర్ పి ఎస్. టీ ఎస్ అధ్యక్షులు మల్లెపోగు లక్ష్మణ్

**అలంపూర్, మే 22 ప్రభాతవార్త :** అలంపూర్ మండల కేంద్రం నుండి కోనేరు గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి వెంబడి రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు విస్తరించి ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెపోగు లక్ష్మణ్ అలంపూర్ మున్సిపల్ కమిషనర్ కు, వినతిపత్రం అందజేశారు. అలంపూర్ నుండి కోనేరుకు వచ్చే దారిలో దాదాపుగా మూడు కిలోమీటర్ల వరకు కంప చెట్లు ఎక్కువగా ఉండడం వలన మరియు చెట్లు రోడ్డుకు వంగడం వలన పెద్ద వాహనాలు వచ్చేటప్పుడు ద్విచక్ర వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, గతంలో ఈ యొక్క రహదారిలో వాహనదారులు వెళ్లేటప్పుడు కంపచెట్లు అడ్డం ఉండడంతో వారు అదుపుతప్పి కిందపడి గాయాలైన సందర్భాలు కూడా ఉన్నాయి, మరియు యాక్సిడెంట్లు కూడా జరిగినవి, అదేవిధంగా కోనేరు గ్రామంలో ఉన్న జమ్ములమ్మ ఆలయమునకు వెళ్లే భక్తులు నిరంతరం ఈ యొక్క రోడ్డు మార్గాన వెళ్తుంటారు, కావున ముందు ముందు కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా మీరు ముందస్తు చర్యలు తీసుకొని తక్షణమే జెసిబి ఏర్పాటు చేసి కంప చెట్లను తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కమిషనర్కు, తెలియజేయడం జరిగింది. అందుకు మున్సిపల్ కమిషనర్ కూడా స్పందించి నేను ఒకసారి రహదారిని విజిట్ చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా కోనేరు గ్రామం నుండి అలంపూర్ దారిలో వచ్చే గ్రామ పరిధి వరకు ఉన్న కంపచెట్లను తొలగించాలని కూడా లక్ష్మణ్ ఎంపీడీవో ని, కలిసి సమస్యను తెలియజేయడం జరిగింది ఎంపీడీవో కూడా సానుకూలంగా స్పందించి తక్షణమే ఈ యొక్క సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు గ్రామపంచాయతీ తరఫున తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## రైతులు జీలుగ పంటతో భూసారాన్ని పెంపొందించుకోండి

**అయిజ,మే 22,ప్రభాతవార్త ;** రైతులు జీలుగ పంటతో భూసారాన్ని పెంపొందించుకోవాలని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప పేర్కొన్నారు గురువారం స్థానిక ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జీలుగ విత్తనాల విక్రయాన్ని పిఎసిఎస్ చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటాల్ జీలుగ విత్తనాల ధర బహిరంగ మార్కెట్లో క్వింటాల్ కు .. 14250/ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ: 7125 లకు అందజేస్తుందని. ప్రస్తుతం 30 కేజీల జీలుగ విత్తనాల ధర సబ్సిడీతో రూ:2137.50 రైతులకు అందిస్తామన్నారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు ఆధార్ జిరాక్స్ కాపీలతో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని రైతు వేదిక లో అధికారులను సంప్రదించాలన్నారు. రెండున్నర ఎకరాలకు ఒక 30 కేజీల బస్తా చొప్పున ఇవ్వనట్లు, రైతు వేదికలో పర్మిట్ పొంది సింగిల్ విండో కార్యాలయంలో నగదు చెల్లించి జీలుగ విత్తనాలను తీసుకెళ్లాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ వ్యవసాయ విస్తరణ అధికారులు లోకరాజ్, సతీష్, కార్యదర్శి మల్లేష్ ,కాంగ్రెస్ నాయకుడు బసవరాజ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పోక్సో యాక్ట్, సంబంధిత చట్టాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మక్తల్‌టౌన్,మే 22 ప్రభాతవార్త:** మక్తల్ మండలపరిధిలో భూత్పూర్ గ్రామంలో జిల్లా బాలల రక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీర్మానం చేయ డం జరిగింది. చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ జి. నరసింహులు మాట్లా డుతూ– గ్రామం బాల్యవివాహాలు, బాల కార్మికులు లేని గ్రామంగా మారటానికి గ్రామ ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు. పిల్లలు ఎటువంటి సమస్యలకైనా గురవుతుంటే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్‌కు ఎప్పుడైనా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ హెల్ప్ లైన్ 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. లీగల్ అడ్వకేట్ కవిత మాట్లాడుతూ – చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం నిషిద్ధమని, ఇటువంటి పెళ్లిళ్లు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల మక్తల్ మండల పరిధిలో నాలుగు బాల్యవివాహాల కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అలాగే పోక్సో యాక్ట్, సంబంధిత చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది, ఎంపీటీసీ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతులకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు


మృతులకు నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాన్ని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఎం ఏ సుభాన్, కాంగ్రెస్ నా యకులు మోహన్ రెడ్డి లు నివాళులు అర్పించారు. గురువా రం గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ కాలనిలో నివాసం ఉంటు న్నారు. నిన్న కర్ణాటక రాష్ట్రంలో స్కార్పియో కారు ప్రమాదం జరిగి ఒకే కుటుంబానికి చెందిన తెలుగు భాస్కర్ భార్య పవి త్ర, కుమార్తె జ్యోత్స్న, కుమారుడు అభిరామ్ మృతి చెందా రు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే అదేశాలు మేరకు ఉమ్మ డి జిల్లా డైరెక్టర్ సుభాన్,మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పా ర్థివదేహాలకు పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను, సాయి శ్యామ్ రెడ్డి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు, నవీన్ రెడ్డి ధర్మ నాయుడు, సంగాల నర్సింహులు దౌలన్న, వీరేష్, చంటి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం


ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నం వడ్డిస్తున్న సుభాన్, మోహన్ రెడ్డి

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** గద్వాల ఎమ్మెల్యే దంపతులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ పాల్గొన్నారు. గద్వాల జిల్లా కేం ద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి లో నందు గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డిల వివాహ వార్షికో త్సవ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిరుమల, తిరుపతి దేవస్థానం ట్రస్ట్ నందు ఏ ర్పాటు చేసి అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మ డి జిల్లా డైరెక్టర్ సుభాన్, ప్రముఖ కాంట్రాక్టర్, కాంగ్రెస్ నా యకుడు మోహన్ రెడ్డి హాజరయ్యారు. అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించి వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు ధర్మ నాయుడు, బాలాజీ, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులు ప్రయోగశాల వంటివి

**ఎంఈఓ ఎస్. జయ రాములు**

**పెబ్బేరు,మే 22 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులకు శిక్షణ తర గతులు ఒక ప్రయోగశాల వంటివని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహి స్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్ర మాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పూర్తిగా అవగాహన చేసుకుని విద్యార్థులకు ఎఫ్ఎ ల్ విధానంలో బోధన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, మండలంలో వివిధ ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లిలో పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే దంపతులు


ఎమ్మెల్యే ను సత్కరించిన ఈవో రామన్ గౌడ్

**ఇటిక్యాల, మే 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామన్ గౌడ్, అర్చకులు వారికి స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే స్వామివారి శేష వస్త్రాలతో ఎమ్మెల్యే ను సత్కరించారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ


న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 22 ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం నాటుకో ఫార్మా కంపెనీ వారి ఆధ్వర్యంలో కల్వకుర్తి డివిజన్ పరిధిలో క్షయ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసినట్లు కల్వకుర్తి డివిజన్ జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భీమా తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వ్యాధి తగ్గడానికి ప్రభుత్వం ఉచితంగా అందజేసిన మందులతో పాటు బలవర్ధకమైన పౌష్టిక సమతుల్య ఆహారం అధిక మొత్తంలో తీసుకోవాలని పోషక విలువలు బలవర్ధకమైన ఆహారం వారికి అత్యంత అవసరమని అన్నారు. ఒక వైపు మందులు ఒక వైపు ఆహారం తీసుకున్నప్పుడే వ్యాధి తీవ్రత తగ్గి సమర్థవంతంగా ఆరోగ్యంగా ఉండుటకు శరీరం సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కంపెనీ డిప్యూటీ మేనేజర్ సూర్యనారాయణ, డాక్టర్ మదన్‌కుమార్, రమణారెడ్డి, టి.భి సూపర్వైజర్ శరత్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, టీబీ నోడల్ పర్సన్స్ మరియు క్లస్టర్ సిహెచ్‌ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ


మృతులకు నివాళులు అర్పిస్తున్న జడ్పి మాజీ చైర్మన్ సరిత, కేశవ్

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో కారు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికిచెందిన టి.భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభి రామ్, జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలతో బయటపడ్డా విషయం తెలుసుకున్న ..జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, గద్వాల పట్టణంలోని బీసీకాలనీలో వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, కోటేష్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, పాతపాలెం ఆనంద్‌గౌడ్, దడవాయి నర్సింహులు, బిల్డర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## బహిరంగ సభ గోడ పత్రిక విడుదల


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, మే 22 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం, పస్పుల గ్రామ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలోని విశ్రాంతి గృహంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ నెల 25 వ తారీఖున పసుపుల గ్రామంలో జరగబోయే భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ గావిగ్రహావిష్కరణ, బహిరంగ సభను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలు, కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. బహిరంగసభ ఈ నెల 25వతారీఖు సమయం 4. గం.లకు జరుగబోయే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాకవి జయరాజు, మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి రానున్నారు. అదేవిధంగా వక్తలుగా డి.చంద్రశేఖర్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు, మద్దిలేటి టీవీవీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, డిజి సూర్యచంద్ర డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కె.పృథ్వీరాజ్ మాట్లాడారు. అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి.చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జెర్గల్ నాగేష్, పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు, జ్యోతిరావు పూలే బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్‌కుమార్, జోగిని వ్యతిరేక పోరాట సమితినంగి నరసింహులు కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు టి.లింగన్న, జిల్లా నాయకులు విజయ్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనబేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

◆ బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్


జనబేరి గోడ పత్రికను విడుదల చేస్తున్న పొలిటికల్ జేఏసీ నాయకులు

**పెబ్బేరు, మే 22 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించనున్న జనభేరి బహిరంగ సభ గోడపత్రిక పెబ్బేరు మార్కెట్ యార్డ్‌లో విడుదల చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లాల్లోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని ఇటీవల వనపర్తి జిల్లాల్లో చేపట్టిన మార్నింగ్ వర్క్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశాఖ స్పందన లభిస్తుందన్నారు. జనపేరు సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సమగ్ర కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లు రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనపేరు సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి వెంకటన్నగౌడ్, ఆర్‌టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, వనపర్తి టౌన్ అధ్యక్షులు దేవర శివ, ముదిరాజ్ ఎల్లయ్య, రాజు సాగర్, కృష్ణ, రామన్ గౌడ్, కృష్ణయ్య, మధు గౌడ్ పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన భోజనం అందించండి

◆ మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

**మక్తల్, మే 22 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్య సేవల కోసం ప్రతినిత్యం వచ్చే రోగులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భోజనశాలను గురువారంఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు కావలి తాయప్ప, గొల్లపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


భోజనశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

## స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

■ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు


అధికారులతో సమీక్ష చేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగ రావు

**గద్వాల, మే22, ప్రభాతవార్త:** జిల్లాలో స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో భూగర్భ జలాలను రక్షించడానికి, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి రూఫ్‌టాప్ రైన్వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులను తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో భూగర్భ జలాలు పెంపొందించి, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు బోంవెల్‌ల వినియోగంపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పిహెచ్సీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో రైన్వాటర్ హార్వెస్టింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండలానికి అవసరమైన భూగర్భ జల ప్రాజెక్టులకు సంబంధించిన మంజూరు లిస్టును తయారు చేసి, పురోగతి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాబోవు వర్షాకాలంలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం లోపిస్తే ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో, తక్షణమే ప్రత్యామ్నాయ వ్యర్థ నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. హరిత హారం, అవెన్యూ ప్లాంటేషన్‌చేయాలన్నారు. కొన్ని గ్రామాల్లో రోడ్లు, మరుగుదొడ్లు లేనందున, అక్కడి వాటర్ ఫెసిలిటీస్ అవసరాలపై ప్రత్యేక లిస్టుతయారు చేసి సమర్పించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన సదుపాయాల వివరాలను సేకరించి, తగిన సూచనలతో సహా పంపించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేంద్రం, వైద్య అధికారి సిద్ధప్ప, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు జాతీయ కార్యదర్శి ఎన్‌కౌంటర్‌పై

## సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలి


ప్లే కార్డులతో నిరసన తెలుపుతున్న పౌరహక్కుల సంఘం, ప్రజా సంఘాల ప్రతినిధులు

**గద్వాల, మే 22,ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ నంబాల కేశవరావును ఒరిస్సాలో అరెస్ట్ చేసి బూటకపు హత్య చేశారని, వెంటనే ఈ బూటకపు ఎన్‌కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో ప్లకార్డులతోరాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుటకపు హత్యలు చేసి చంపిన 28 మందిలో ఆదివాసీ ప్రజలు, మావోయిస్టు పార్టీ సభ్యులు, నాయకులు ఉన్నారనీ అన్నారు. చతిస్గడ్ రాష్ట్రం అబూజ్ మడ్ అడవుల్లో ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలను, మావోయిస్టు సానుభూతిపరులను అత్యంత క్రూరంగా హత్య చేశారని తెలిపారు. నిన్న సాయంత్రం మావోయిస్టు జాతీయ కార్యదర్శి కేశవరావును నిరాయుదుడిగా పట్టుకొని కాల్చి చంపి ఎన్‌కౌంటర్ కథలల్లుతున్నారని, ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి సంపదను ఇతర దేశాలకు తరలించడంలో భాగంగా ఆదాని, అంబానీలకు మూకుమ్మడిగా అడవిని కట్టబెడుతున్నారని, అందులో భాగంగానే ఈ నరమేధం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొండగావ్, జిల్లాలతో పాటు తెలంగాణలో కర్రిగుట్ట తదితర అడవులను జల్లెడ పట్టి ఆదివాసీలను దహనం చేయడం అత్యంత దుర్మార్గ చర్య అని అన్నారు. వెంటనే ఆపరేషన్ కగారును విరమించుకోవాలని, ఇప్పటికే మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ శాంతి చర్చలు జరుపకుండా కేంద్ర బలగాలతో ఏకపక్షంగా కాల్పులు జరిపి హత్య చేయడం సరైనది కాదని అన్నారు. దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం పాకిస్తాన్ టెర్రరిస్టులతో చర్చలు జరిపి యుద్ధాన్ని విరమించింది కానీ, స్వదేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలకు మాత్రం సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే వారితో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీల హననాన్ని ఆపాలని, ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జమ్మిచేడు కార్తీక్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, పౌర హక్కుల సంఘం సుభాన్, టీపీఎఫ్ నాగన్న, రైతాంగ సమితి గోపాల్ , డాక్టర్ ప్రేమ్ కుమార్, కోళ్ల అంజి, రంగస్వామి, సుధాకర్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు అందించడంలో నిర్లక్ష్యం

◆ అధికారులకు అనేకసార్లు విన్నవించిన ఫలితం శూన్యం? ◆ అధికారులను నిలదీసిన కాలనీ ప్రజలు


కాలనీ పక్కనే ఉన్న మిషన్ భగీరథ నీటి ట్యాంక్

**అలంపూర్, మే 22 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ నీరు అందించాలని గత ఆరు నెలల నుండి అధికారులను ప్రజలు వేడుకొంటున్న కనికరం చూపడం లేదని ప్రజలు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కొంత మంది ప్రజలు మిషన్ భగీరథ నీటికి కటకట లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. కాలనీవాసులు అధికారులకు అనేకసార్లు విన్నవించిన గురువారం రోజు మున్సిపాలిటీ సంబంధించిన కొంతమంది అధికారులు ఆ కాలనీలో సమస్యను గుర్తించడంతో ఆ కాలనీవాసులు అధికారులపై మండిపడ్డారు. గత ఆరు నెలల నుండి మిషన్ భగీరథ నీళ్లు మాకు ఎందుకు సరఫరా చేయడం లేదని అధికారులను నిలదీయడంతో దిక్కుతోచని స్థితిలో అధికారులు నిమ్మకొనేరెత్తినట్లు ఉండిపోయారు. కాలనీ పక్కనే ఉన్న మిషన్ భగీరథ నీటి ట్యాంకు ద్వారా కొద్ది దూరంలో ఉన్న ప్రజలకు నీరునుఅందించాల్సిన అధికారులు నీరు అందించకుండా ఎందుకు నిర్లక్ష్యం అధికారులపై కాలనీవాసులు మండిపడ్డారు. ఏది ఏమైనా త్వరలోనే మిషన్ భగీరథ నీరు అందని వారికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా త్వరలోనే ఆ కాలనీవాసులకు మిషన్ భగీరథ నీరు అందిస్తానని ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.


సంతోష్‌నగర్‌లో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

## ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేస్తాం

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


ఇందిరమ్మ ఇల్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**మహ్మదాబాద్, మే 22 ప్రభాతవార్త:** పరిగి నియోజకవర్గంలోని మహమ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. ముందుగా గాదిర్యాల్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత మహ్మదాబాద్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని చిన్నాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆదర్శ గ్రామంగా చిన్నాయపాలెం ఎంచుకోవడం జరిగిందని ఈ గ్రామానికి 145 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వాటికి సంబంధించిన నిధులను కూడా ఆలస్యం లేకుండా వెంబడే విడుదల చేసి నిర్మాణాలు పూర్తయ్యేటట్లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేసుకుంటూ వస్తున్నామని ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం నూతన బస్టాండ్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే ఎమ్. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, మాజీ పిఎసిసి హెచ్ఆర్ వైస్ల కమతం శ్రీనివాస్ రెడ్డి, కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, బీసీ సెల్ అధ్యక్షులు ముకుందం, మాజీ ఎంపీటీసీలు గూళ్ళ చెన్నయ్య, వెంకట్ రాములు, మాజీ కోఆప్షన్ ఈసా బస్ర, రహీం, కొత్త నరసింహులు, కావటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదారి భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటుపడాలి


భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలలో ఆర్డీఓ సుబ్రమణ్యం

**వనపర్తి ప్రతినిధి, మే 22 ప్రభాతవార్త:** మాదారి భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధన కోసం పాటు పడాలి అని ఆర్డీఓ సుబ్రమణ్యం అన్నారు. భాగ్యరెడ్డివర్మ 138వ జయంతి ఉత్సవాలను గురువారం ఐడిఓసి ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం తరఫున అధికారికంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆర్డీఓతో పాటు, ఈడి ఎస్సీ కార్పొరేష్ మల్లి కార్జున్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, సంఘ నాయకులు భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మాదారి భాగయ్య దళితు లు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారనీ, విద్య ద్వారానే దళితులు ఆత్మగౌరవం, అభివృద్ధి సాధించగలరనే విశ్వాసంతో హైదారాబాద్‌లో దళితుల కొరకు 30 పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. హిందూ సమాజంలోని అస్పృశ్యత, అంటరాని తనంపై అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. సమాజం లో ఉన్న జోగిని, దేవదాసి, వెట్టిచాకిరి వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో మార్పు కొరకు కృషి చేశారని తెలిపారు. ఆది ఆంధ్ర సభ నిర్వహించి దళితులను, అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పొరేష్ మల్లికార్జున్, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి యండి అఫ్జల్, సంఘం నాయకులు గంధం నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు గరిష్ట వేతనం అందించాలి

**మక్తల్, మే 22 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున అన్ని గ్రామాల్లోనూ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు మట్టి తవ్వే పనులను కల్పించడంతో పాటు వారికి గరిష్ట వేతనంగా రూ.307 అందేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ మొగులప్ప అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలోని ఉపాధి హామీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంతకుముందు మండలంలోని గుడిగండ్లలో ఉపాధి కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఉపాధి హామీ సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని అన్నారు. అలాగే ఉపాధి కూలీలకు త్వరితగతిన వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఐకెపి కార్యాలయాన్ని సందర్శించి, పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ సత్య ప్రకాష్, ఈసీ శ్రీనివాసులు, టీఎలు యుగంధర్, చంద్రిక, లలిత, సిఓలు ఆసియా బేగం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

**ఉప్పునుంతల, మే22 ప్రభాతవార్త:** మండలంలోని మొల్గర గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గురువారం ఎంపీడీఓ మోహన్‌లాల్ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పైలేట్ గ్రామంగా మొల్గర గ్రామం ఎంపిక కావడంతో అక్కడ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పైలెట్ గ్రామంలో మంజూరైన ప్రతి ఇంటి నిర్మాణ పనులను ఎంపీడీఓ క్షుణ్ణంగా పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మోహన్‌లాల్‌తో పాటు సైదు బాబు, పంచాయతీ కార్యదర్శిలు ఉన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

**వెల్దండ, మే 22 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కోట్ర గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి కల్వకుర్తి ఏడీ శంకరయ్య, వెల్దండ ఏఈ జానకిరామ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌యాదవ్‌లు స్థానిక నాయకులతో కలిసి గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో 2చోట్ల ప్రభుత్వ భూములను పరిశీలించి అనువైన స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామన్నారు. నూతన సబ్ స్టేషన్ మంజూరైందని, వెంటనే పనులు ప్రారంభించి అతి త్వరలో ఇక్కడి ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్స్పెక్టర్ లష్కర్, లైన్‌మెన్‌యాదయ్య, జూనియర్‌లైన్‌మెన్ బంగారి, నాయకులు రవీందర్ రావు, శ్రీనుయాదవ్, ఆంజనేయులు ఉన్నారు.

## కొండేరులో దివంగత మాజీ ఎంపీ మంద జగన్నాథం జయంతి

**ఇటిక్యాల, మే22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేర్ గ్రామంలోని గురువారం దివంగత మాజీ ఎంపీ డా మంద జగన్నాథం జయంతి సందర్భంగా యువత, ఆయన అభిమానులు కేక్ కట్‌చేసి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండేర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంద యోహాన్, అలంపూర్ నియోజకవర్గ బిఆర్‌టియు అధ్యక్షుడు ఉపేంద్ర, బజరన్న, బిసన్న, రాజు, మహారాజ్, సతీష్ కోశాధికారి రవి, మధు, లాజర్, అన్వేష్. కొండేర్ గ్రామ ప్రజలుమంద జగన్నాథం అభిమానులు పాల్గొనడం జరిగింది.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**శ్రీరంగపూర్, మే22 ప్రభాతవార్త:** శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన తెలుగు బొలెద్దుల ఆంజనేయులు తండ్రి బుల్లెద్దుల పెద్ద బుచ్చన్న (38) సంవత్సరాలు ఉదయము 6:30 గంటల సమయంలో శ్రీరంగాపురం బీమా కాలువలో చేపల వేటకు వెళ్లి చేపలు పడుతుండగా ఫిట్స్ రావడంతో అదే కాలువలో పడి చనిపోవడం జరిగింది. మృతుడికి ఒక కుమారుడు కూతురు ఉన్నారు. మృతుడి తండ్రిఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ తెలియజేయడం జరిగింది.

## గండీడ్ మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ

**గండీడ్ ,మే 22 ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్‌నిర్వహించి ఉగ్రవాదులను మట్టుపెట్టిన సందర్భంగా ఆపరేషన్ సింధూర్, భారత సాయుధ దళాల గౌరవ సూచకంగా గండేడ్ మండల కేంద్రంలో గురువారం గండేడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్ లుఫిరంగి ర్యాలీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా భారత ప్రభుత్వం ఉగ్రవాదుల స్థావరాలపై దాడులు నిర్వహించి ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి ఎంతోమంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందన్నారు. ఉగ్రవాదులే లక్ష్యంగా భారత సైన్యం అత్యంత పాకిస్తాన్ పౌరులకు ఎలాంటి ఆకటంకంజరగకుండా ఉగ్రవాదుల స్థావరలపైనే దాడి చేసిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధితోపాటు, దేశ రక్షణ కోసం పనిచేస్తున్నారని వారు అన్నారు. భారత సైనికులకు దేశంలోని ప్రజలంతా మద్దతు పలకాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ కొమురెలక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీలు కె. వెంకటేష్, దశరథ్ మండల ప్రధాన కార్యదర్శులు కె. రాజు, ఎ. నరహరి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మల్కయ్య, కాకి నరేష్, బీజేవైఎం అధ్యక్షులు రవీందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎస్.వెంకటేష్, గండీడ్ మండల్ బిజెపి నాయకులు ఎ. శ్రీనివాస్, చాకలి బాలయ్య, నర్సయ్య, శ్రీశైలం, గణేష్ గౌడ్, నరేందర్, సి. మైపాల్, గొడుగు రాములు, వెన్న జ్ఞానేశ్వర్, కయ్యా శీను, సంగమేశ్వర్, తోక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి జయంతి

**పెబ్బేరు, మే 22 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో శ్రీ కోదండ రామాలయ ఆవరణంలో గల శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో శ్రీ రామభంటు అయిన ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం, తీర్థ ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పూజారి కౌండిన్య శర్మ, శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు, పెద్ది శ్రీనివాసులు, మాధవుడు, వెంకటేశ్ సాగర్, వేణుగోపాలు, బార్గవ్, బుచ్చన్న, మహిళ భక్తులలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**రాజాపూర్, మే 22 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో గురువారం కొందరు పేకాట ఆడుతున్నారనే సమాచారంరావడంతో రాజాపూర్ పోలీసులు అక్కడికి వెళ్లి పట్టుకుని అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివానంద్‌గౌడ్ తెలిపారు. రాజాపూర్‌పోలీసు కానిస్టేబుళ్లు కృష్ణయ్య, కలిముద్దీన్‌లు బైకుపై బ్లూ కోల్ట్ డ్యూటీలో తిరుగుతుండగా పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి పేకాట ఆడుతున్న చొక్కంపేట సుకుమార్, ఉందేకోడు లక్ష్మయ్య, కావలి కృష్ణయ్య, వడిత్యావల్ రవి, టోకియా, బోయ మహేష్, ఉందేకోడు ఆంజనేయులు, ఉందేకోడు తిరుపతయ్యలుగా గుర్తించామని తెలిపారు. వీరివద్ద 52 పేకముక్కలు, రూ. 2100/లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కానిస్టేబుల్ ఎ.కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానంద్ గౌడ్ తెలిపారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ






**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 22 ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ కొనియాడారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ సమాజ సేవకులు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ అధికారి డి.జానకి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నాయకులు. ఆయన అసలుపేరు మ్యాదరి భాగయ్య. నిరంతర పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు దక్కిందన్నారు. సమాజంలో సమానత్వం కోసం, ప్రత్యేకంగా దళితులు, వెనుకబడిన తరగతుల కోసం విస్తృతంగా ఉద్యమాలు చేశారు" అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్ పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కార్యాలయంలో:** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతిని మహబూబ్ నగర్ జిల్లాలోఘనంగా నిర్వహించారు.గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలో సముదాయంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అన్నారు.వారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం రాకముందే సమాజంలో నెలకొని ఉన్న వివక్షతలు,అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేట, మే 22 ప్రభాతవార్త:** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్.అనంతరం ఆయన మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యానికి ముందు దళితుల హక్కుల, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలిక పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. స్వాతంత్ర్యం రాక ముందే సమాజంలోనెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షలు, అసమానతలు, మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని కొనియాడారు. జోగిని, దేవదాసి వ్యవస్థలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఎస్ఐలు శివశంకర్, మద్దయ్య, డిపిఓ సూపరింటెండెంట్ శంకర్ లాల్ కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

**తెలంగాణ తొలి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ: జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**
అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి ఉత్సవంలో పాల్గొని భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళిత సమాజోద్ధరణ, అంటరానితనం, మహిళా బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారు. జోగిని వ్యవస్థను తొలగించడంలో పాటుపడ్డారని అన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్. లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి, ఎస్సి కార్పొరేషన్ ఈడి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్, ఏవో జయసుధ, వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట,మే 22 ప్రభాతవార్త:** దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగానిర్వహించారు.గురువారం కార్యాలయంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి తహసిల్దార్ ఎల్లన్న పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. స్వాతంత్ర్యంరాకముందే సమాజంలోనెలకొని ఉన్న వివక్షతలు, అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ తిరుపతయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇటిక్యాల, మే 22 ప్రభాతవార్త :** భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని తహసీల్దారులు నరేష్, వీరభద్రప్ప అన్నారు. గురువారం ఎర్రవల్లి ఇటిక్యాల తహసిల్దార్ కార్యాలయాలలో భాగ్యరెడ్డివర్మ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దారులు నరేష్, వీరభద్రప్ప మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి సమాజంలో అసమానతలను తొలగించిన మహనీయుడు భాగ్యారెడ్డి వర్మ అని గుర్తు చేశారు. అంతేకాక ఆయన దళితుల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి,వారిలో ఆత్మవిశ్వాసం పెరగాలనే లక్ష్యంతో పనిచేశారని అన్నారు. దళిత బాలికల కోసం పాఠశాలలు స్థాపించి వారికి మంచి భవిష్యత్ మార్గం చూపారని తెలిపారు. అస్పృశ్యత, దేవదాసి వంటి అన్యాయాలను ఎదురించి, సమాజంలో మంచి మార్పు తేవాలని ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నందిని, సీనియర్ అసిస్టెంట్‌లు నరేష్, మనోహర్, ఆర్ఐలు శ్రీనివాసులు, గురురాజా, జూనియర్ అసిస్టెంట్లు శోభ, అనిత, అలీ భాష, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకంతో లబ్ధి

- రాజీవ్ యువ వికాసం పక్కాగా అమలు అవ్వాలి
- అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



రాజీవ్ యువ వికాసం సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మే 22 ప్రభాతవార్త:** అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలాచర్యలు తీసుకోవాలని వనపర్తి శాసనసభ్యులుతూడిమేగారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు నిరుద్యోగ యువత యువకుల ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని,ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను అందులో కేటగిరి వైజ్ గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన అధికారులకు వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం రూ. 6600 కోట్లను కేటాయించిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగరావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆశీస్సులతో సమృద్ధిగా పాడిపంటలు

**రంగాపురం భక్తాంజనేయ స్వామిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే**



ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు

**పెబ్బేరు, మే 22 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం రంగాపురం చివరి శివారులో భక్తాంజనేయ స్వామిఅంజన్న ఆశీస్సులతో నియోజకవర్గమంతా పచ్చటి పంట పైర్లతో కళకళలాడుతున్నాయని, హనుమజ్జయంతిని పురస్కరించుకొని గురువారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామికి వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి శారదారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంకల్ప సిద్ధికి నమ్మకానికి అపూర్వ స్నేహానికి సాధనకి నిదర్శనం హనుమంతుడు ఆంజనేయుడు అన్ని విధాలుగా మనకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరిపనిలోనూ విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరుకుంటూవనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ హనుమ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్షం మార్కెట్ వైస్ చైర్మన్ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,యాపర్ల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మధుసూదన్‌గౌడ్,రంగాపురం గ్రామకాంగ్రెస్ అధ్యక్షులుకావలి చిన్నోడు, బాపనపల్లి రమేష్, పులేందర్‌రెడ్డి,సాయిరెడ్డి,ఎల్లస్వామి,దాది శేఖర్,దాది రాముడు,పిట్ట మన్నెం,అలేటి నాగరాజు, కమ్మరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద అంతమే లక్ష్యం

**◆భారత సైనికునికి మద్దతుగా తిరంగా యాత్ర**



**చిన్న చింతకుంట, మే 22 ప్రభాతవార్త :** ఉగ్రవాద అంతమే లక్ష్యంగా భారత సైనికులు విరోచితంగా పోరాటం చేశారని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో బాల గంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత ఆర్మీకి మద్దతుగా తిరంగా యాత్ర ర్యాలీని నిర్వహించారు. రాజకీయ మతాలకతీతంగా యువత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ క్రిస్టియన్ కాలనీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో వివిధ మత పెద్దలు భారత సైనికులకు మద్దతుగా ప్రసంగించారు. అనంతరం శాంతి కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రహల్గాం ఉగ్రవాదులు పర్యాటకులపై విచ్చలవిడిగా కాల్పులు జరిపి 23 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతమొందించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత సైనికులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి అమాయక పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను తుదముట్టించేందుకు పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడి ఉగ్రవాదులను అంతమొందించిందని ఆయన తెలిపారు. భారత్‌లో అన్ని మతాలవారు సంతోషంగా కలిసిమెలిసి జీవిస్తే దాయాది దేశమైన పాకిస్తాన్ దేశంలో అశాంతిని రగిలించేందుకు ఇలాంటి కుట్రలు చేస్తుందని దీనిని మన భారత సైనికులు ఇలాంటి కుట్రలు చేసే ఉగ్రవాదులను కాల్చి చంపిందని ఆయన తెలిపారు. మన భారత సైనికుల ధైర్య సాహసాలకు భారత పౌరులు అందరూ మద్దతుగా నిలిచినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం భారత ఆర్మీ జరిపింది దాడి మాత్రమేనని యుద్ధం కాదని మరోసారి దేశంలో ఉగ్రవాదులు అలజడులు సృష్టిస్తే దీటైన సమాధానం ఇస్తారని ఆయన తెలిపారు. దృఢ సంకల్పంతో నిర్ణయాలు తీసుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీకి భారత ప్రజలు మద్దతు ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా మతాల పెద్దలు,వివిధ రాజకీయ పార్టీ నేతలు యువకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**◆మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 22 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన వాటిని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం పై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,గృహ నిర్మాణ శాఖ డిఈలు, ఏఈలు, మున్సిపల్ కమిషనర్‌లు,ఎంపిడిఓలతో ఏర్పాటు చేసిన చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి ఎన్ని మార్క్ ఔట్, బేస్మెంట్ లెవెల్ ఉన్నాయి నిర్మాణాలు ఏఏ దశలలో ఉన్నాయని సమీక్షించారు. మొదటి విడతలో 1244 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 541 ఇండ్లకు మార్క్ అవుట్ చేయడం జరిగిందని,134 బేస్‌మెంట్ లెవెల్‌లో,7 రూఫ్ లెవెల్‌లో నిర్మాణాలు ఉన్నట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు వివరించారు.73 మందికి బిల్లులు నిర్మాణ దశనను సరించి బిల్లులు అందినట్లు వెల్లడించారు. రెండవ విడతలో 7044 మంజూరు చేసినట్లు,3796 ప్రొసీడింగ్స్ జనరేట్ చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. రెండవ విడత మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ ప్రజా ప్రతినిధులచే పంపిణీ చేయాలని సూచించారు. మంజూరు చేసిన వాటిని మార్క్ ఔట్ చేసి పండుగ వాతావరణం లో గ్రౌండింగ్ చేసేలా మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేసిన లబ్ధిదారులు నిర్మాణాలు మొదలు పెట్టనివారి గురించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి కారణాలు అన్వేషించి లబ్దిదారులు ఇండ్లు నిర్మాణాలు చేసుకునేలా తగు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన నిరుపేద లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణం మంజూరు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపిడిఓల ఆధ్వర్యంలో గృహ నిర్మాణ ఏ.ఈ.లు,పంచాయతీ కార్యదర్శి, మేస్త్రీలతో, లబ్ధిదారులతో గ్రామ స్థాయిలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కలిగించాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, తహశీల్దార్, లేబర్ అధికారి,గృహ నిర్మాణ ఏ.ఈ.,లతోధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలు భాగస్వామ్యం చేసి ప్రభుత్వం మంజూరు చేసిన 5 లక్షల రూ.లతో ఇండ్లు డిజైన్ ప్రకారం నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించిపూర్తి చేయాలని. క్యాటగిరి వైజ్‌గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి మే 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. ఇందుకుగాను పూర్తిస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు జిల్లా పరిషత్ సీఈవో వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించాలి

**-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే22 ప్రభాతవార్త:** జిల్లాలో వర్షాలు కురుస్తున్న సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. గురువారం నాగంకర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వరిధాన్యం కొనుగోలుపై జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులు హైదర్‌అలీ, రాజేందర్, డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు, డిసిఓ రఘునాథరావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా ఉండేలా టార్పాలిన్లు, పాలిథిన్ షీట్లు వంటి రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచాలని, పొలాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని లేదా టార్పాలిన్ కవర్లతో పూర్తిగా కప్పి ఉంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంపై తహసిల్దార్‌లతో పర్యవేక్షణ చేయించాలని అధికారులకు సూచించారు. మిల్లర్ల పూర్తి సహాయ సహకారాలు తీసుకోవాలని,లారీ ఓనర్ అసోసియేషన్ సహకారంతో అధిక సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు.జిల్లాలో ఇప్పటికే అధిక శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు వారం రోజుల లోపు మిగతా లక్ష్యాలను పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం రవాణాపై ఉందని సూచించారు.రైతులుఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన సిబ్బందిని పూర్తిగా అందుబాటులో ఉంచాలని, స్థానిక వ్యవసాయ అధికారులు, కేంద్రాలనిర్వహకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు.

## అంజన్న ఆశీస్సులు అందరిపై ఉండాలి

**◆మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే22 ప్రభాతవార్త:** అంజన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు.మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలంలోని దాచక్‌పల్లి గ్రామంలో కొలువైన శ్రీ అభయ వరదాంజనేయ స్వామివారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామిశక్తి, భక్తి, నిస్వార్థ సేవకు ప్రతీక అని అన్నారు.ఈ హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేకు అర్చకులు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్ , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, వేముల కృష్ణయ్య, దాచక్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, వి. చంద్రయ్య, నర్సింహ రెడ్డి, సీపీఐ శంకర్, రాజేందర్ రెడ్డి, బాలకిష్ట రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, బొక్కి రాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసైన్డ్ , భూదాన్ భూములు అన్యాక్రాంతం

**మొదటి పేజీ తరువాయి భాగం..**



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న దళిత సంఘ నాయకులు (ఫైల్)

భూములకు భారీగా డిమాండ్ పెరిగింది. ఎందుకంటే ఈ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేసేందుకు అటు రైలు మార్గము ఇటు 44వ జాతీయ రహదారి, ప్రముఖ పుణ్యక్షేత్రం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు కలిగి ఉండడం మరోవైపు కర్ణాటకకు వెళ్లేందుకు అంతర్ రాష్ట్ర రహదారి కలిగి ఉండడంతో పాటు ఏపీ లోని కర్నూల్ పట్టణానికి అతి సమీప దూరంలో అలంపూర్ చౌరస్తా ఉంటుంది. అతిపెద్ద వ్యాపార సముదాయంగా దినదినానికి అభివృద్ధి చెందుతుంది. ఆ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను అలంపూర్ చౌరస్తా మీద పడింది. అయితే ఈ ప్రాంతం మొత్తం పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తుంది.

**దళితుల అభ్యున్నతి కోసమే అసైన్డ్, భూదాన్ భూములు:** గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం వారి జీవన ప్రమాణాలు మెరుగు పడాలని ఉద్దేశంతో దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు ఈ అసైన్డ్, భూదానం భూములను కేటాయించింది. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొందరు భూ అక్రమార్కులు భూదాన్, సీలింగ్ భూములను రాజకీయ నాయకుల, అధికారుల అండదండలతో దర్జాగా కబ్జా చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి అన్యాక్రాంతం గురవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అందరికీ సమాన హక్కుల కోసం పాటుపడిన విధానం చూస్తే ఎంత ఓపిక పట్టుదల ఉంటే అంత పేరు ప్రఖ్యాతలు వస్తాయో అనేది ఆయనను చూసి నేర్చుకోవాలి అని అన్నారు. మనిషిలో నాది,నాకు అనే స్వార్థాన్ని విడి మనది,అందరిదీ అనే భావన వచ్చినప్పుడు ఈ సమాజం బాగుంటుందని ఎలాంటి అఘాయిత్యాలు జరగవు అన్నారు. అనంతరం వేలటూరు గ్రామం నుండి చిన్నమారూరు గ్రామం లోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేసి అక్కడ ప్రజలను ఉద్దేశించి అందరూ గాంధీ మహాత్ముని, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, బీచుపల్లి, కళ్యాణ్ రావ్, చంద్రశేఖర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 527సర్వే నెంబరు భూములను కాపాడాలని బీజేపీ ధర్నా

**మొదటి పేజీ తరువాయి భాగం..**

527 సర్వేనెంబరు భూముల్నికాపాడాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు,కార్యకర్తలు గురువారం సిద్దయ్యపల్లి నుంచి భూత్పూర్ తహసిల్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.అనంతరం తహసిల్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాలో బీజేపీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండా ప్రశాంత్‌రెడ్డి పాల్గొని ధర్నానుద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ 527సర్వే నెంబరులోని 48ఎకరాల భూమిని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన అనుయాయులు,ఇతర మండలాలకు చెందిన స్థానికేతరులకు కట్టబెట్టారని ఆరోపించారు.సర్వేనెంబరులోని మిగిలిన 38ఎకరాలను కూడా అన్యులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, సర్వే నెంబరులోని527ను కాపాడాలనికొండా ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు ముత్యాల నర్సింహులు,రూరల్ అధ్యక్షుడు గూటం శ్రీను,జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చాఅధ్యక్షుడు ఎండి ఫారూక్‌తో పాటు నాయకులు గాల్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, బ్రహ్మన్న,అనుపరాజు,విజయ్,శ్రీశైలం,మల్లేష్ ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టెతో నేల సారవంతం..అధిక ఉత్పత్తి

**తెలకపల్లి, మే 22 ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయ సాగులో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్టెతో నేల సారవంతంతో పాటు పంటకు మేలు అధిక దిగుబడులు సాధ్యమని పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. రాజారెడ్డి, డా. శ్రీరామ్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోనిలక్నారం గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగావారు పాల్గొని మాట్లాడుతూ నేలను బట్టి పంట మార్పిడి పద్ధతి ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పద్ధతులను రైతులకు సూచించారు. రబీ కాలంలో తక్కువ నీటిని ఎంచుకునే పంటలను వేసుకోవాలని తెలిపారు. విత్తనశుద్ధి మట్టిని ఏ విధంగా శుద్ధి చేసుకోవాలో చూపించారు. ఎరువుల గురించి భూసార పరీక్షల గురించి క్లుప్తంగా రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి వచ్చే పంటలను రాబట్టే విధంగా రైతులు కొనసాగాలని వారు సూచించారు.ఒకసారి వేసిన విత్తనాలుమరోసారి నాటుకుంటే పంట పండదని మంచి స్పష్టమైన మొక్కలచే వచ్చిన విత్తనాలను విత్తన శుద్ధి చేసుకుని విత్తనాలు వేసుకుంటే సరైనటువంటి పంట పండే అవకాశం ఉంటుందని సూచించారు.అనంతరం రైతు వేదికవద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి నర్మదా,సింగిల్ విండో డైరెక్టర్లు వి. రాజమహేందర్‌రెడ్డి,ఉషన్న,వ్యవసాయ విస్తరణాధికారి శ్రావణి రైతులు పాల్గొన్నారు.

## శాంతయ్య మృతికి సంతాపం

**భూత్పూర్,మే 22,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శాంతయ్య గురువారం ఆనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెల్సుకున్న భూత్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హస్నాపూర్‌కు చేరుకుని శాంతయ్య మృత దేహంవద్ద శ్రద్ధాంజలి ఘటించి తనతీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాజీ చైర్మన్ వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి, మండలమండల బీసీ సెల్ అధ్యక్షుడు బోల వెంకట్రాములు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**నారాయణపేట టౌన్, మే 22 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని లక్ష్మి గణపతి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు విద్యాధర్ దీక్షితులచే మంత్రోచ్చారణాలతో గణపతి పూజ జలాదివాసం, దాన్యాదివాసం,శయాదివాసం, యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణప్రతిష్ట, హనుమాత్ హోమం, పూర్ణాహుతి, నైవేద్యం అనంతరం మహ మంగళహారతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్, గౌరిశంకర్,అనిల్ గైక్వాడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, అశ్విన్ దగె, బట్టి బాల్‌చందర్, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చదివితేనే విద్యార్థులకు భవిష్యత్తు

**నారాయణపేట టౌన్, మే 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో చదివితేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కళాశాల సీనియర్ అధ్యాపకులు రాంరెడ్డి అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలో చదివించి నాణ్యమైన విద్యను అందించే విధంగా చూడాలని కోరుతూ గురువారం దామరగిద్ద మండలం కేంద్రంలో కళాశాల సిబ్బందిచేఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చెప్పే విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు గురించి తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధన ఉంటుందన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం ఉంటుందన్నారు. దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం కావడం జరిగిందని పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రచారం నిర్వహించిన వారిలో కళాశాల సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.